ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.03.06.2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అత్యంత పారదర్శకతతో కూడిన భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.
2. భూభారతి చట్టం అమలులో భాగంగా ఈరోజు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు.
3. మిస్ వరల్డ్ 2025 పోటీల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం 10 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసిందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.
4. రాబోయే ఐదు రోజుల పాటు తేలిక పాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

-------------------------

భూ భారతి–మంత్రులు

రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అత్యంత పారదర్శకతతో కూడిన **భూభారతి చట్టాన్ని** ప్రవేశపెట్టిందని ఉపముఖ్యమంత్రి **భట్టి విక్రమార్క** తెలిపారు. భూభారతి అమలులో భాగంగా ఈ రోజు నుంచి రాష్ట్రమంతటా నిర్వహించే రెవెన్యూ సదస్సులను మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి ఈ రోజు ఖమ్మం జిల్లాలో ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ చట్టం

రూపకల్పనను అత్యంత జాగ్రత్తగా చేశామని, ఇది రైతులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్త భూ చట్టాలపై రైతులకు అవగాహన కల్పించే విధంగా **సదస్సులు, శిక్షణ కార్యక్రమాలు** నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో భూముల విషయంలో రైతులు తెలియక అపోహలకు గురయ్యారని విమర్శించారు. భూభారతి చట్టంతో ఈ సమస్యలకు ముగింపు పలికేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టంచేశారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో భూ వ్యవహారాల్లో పారదర్శకత కల్పించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టిందని అన్నారు. మనుషులకు ఆధార్ ఉన్నట్లే, భూములకు కూడా ఒక ప్రత్యేక గుర్తింపు ఉండేలా త్వరలోనే **'భూధార్'** వ్యవస్థను ప్రవేశపెడతామని మంత్రి వెల్లడించారు. భూముల స్థితిగతులు స్పష్టంగా తెలుసుకునేందుకు **లైసెన్సుడ్ సర్వేయర్ల ద్వారా భూసర్వేలు** నిర్వహించనున్నట్లు తెలిపారు. **గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు** 3, 500 **మంది రెవెన్యూ అధికారులను నియమించనున్నట్టు** తెలిపారు. ఈ చర్యల ద్వారా రైతులకు భూసంబంధిత సమస్యలు లేకుండా చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

(డెస్క్)

--------------------

**రెవెన్యూ సదస్సులు**

భూభారతి చట్టం అమలులో భాగంగా నెల 20వ తేదీ వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సులు ఈ ఉదయం రాష్ట్రమంతటా ప్రారంభం అయ్యాయి. ఈ సదస్సుల్లో భాగంగా తహసీల్దా తో కూడిన బృందాలు అన్ని రెవెన్యూ గ్రామాలకు వెళ్లి ప్రజల నుంచి భూసమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తున్నారు.

**డెస్క్**

----------------------

భూభారతి-భువనగిరి

భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్ మండలంలోని మహదేవ్ పూర్ గ్రామంలో ఈ రోజు ప్రారంభమైన భూభారతి రెవెన్యూ సదస్సులో అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు నేరుగా గ్రామాలలోకి వచ్చి భూసంబంధిత సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తారని అని తెలిపారు.

(పీ టీ సీ యాదాద్రి భువనగిరి)

-----------------------

వరంగల్-రెవెన్యూ సదస్సులు

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూభారతి చట్టంపై అవగాహన కల్పిస్తూ నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు హన్మకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఒక ప్రకటనలో వెల్లడించారు. పదిహేను రోజులపాటు గ్రామాల వారీగా నిర్వహించే ఈ సదస్సులు రైతులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న భూ సమస్యలకు పరిష్కారం చూపేలా గ్రామాల వారీగా దరఖాస్తులు స్వీకరించనున్నట్టు వెల్లడించారు.

( వరంగల్ జిల్లా పి టి సి)

-------------------

ఆసిఫాబాద్-రెవెన్యూ సదస్సులు

భూభారతి చట్టం కు సంబంధించి నిర్వహించ తలపెట్టిన రెవెన్యూ సదస్సులు అసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. ఆసిఫాబాద్ మండలంలోని బూరుగుడలో తాసిల్దార్ రియాజ్ అలీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుకు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే సదస్సుకు హాజరయ్యారు. ప్రతి మండలంలో రెండు టీంలను ఏర్పాటు చేసినట్టటు కలెక్టర్ తెలిపారు. నూతన చట్టాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు.

(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)

---------------------

నల్లగొండ- నేటినుంచి స్లాట్ రిజిస్ట్రేషన్లు

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నేటి నుంచి స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులోకి వచ్చాయని జిల్లా రిజిస్ట్రార్ ప్రకాష్ తెలిపారు. ఎక్కువ మొత్తంలో రిజిస్ట్రేషన్లు జరిగే సూర్యాపేట, యాదగిరి గుట్ట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్లను కూడా నియమించామని ఆకాశవాణికి తెలిపారు.

(బైట్ ప్రకాష్, జిల్లా రిజిస్ట్రార్, నల్లగొండ)

(పిటిసి నల్లగొండ జిల్లా)

-------------------------

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

------------------------

**కిషన్ రెడ్డి**

సికింద్రాబాద్ లోక్ సభ నియోజక వర్గంలోని పలు బస్తీలలో ప్రజలు ఎదొర్కొంటున్న తాగునీరు, విద్యుత్, కమ్యూనిటీ హాళ్లు, రోడ్లు, డ్రైనేజీ లాంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి G కిషన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తన నియోజకవర్గంలోని జూబ్లీహిల్స్, వెంగళ్ రావు నగర్, సెగ్మెంట్లలోని వివిధ సంఘాల సభ్యులు, వివిధ బస్తీ వాసులతో మంత్రి సమావేశమై, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామాల్లో సైతం వీధి లైట్లు పోయిన వెంటనే కొత్త లైట్లు అమర్చే సాంప్రదాయం ఉండేదనీ, అలాంటిది, విశ్వ నగరంగా చెప్పుకునే హైదరాబాద్ లో వీధిలైట్లు సమయానికి అమర్చకపోవటం, రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు చూపుతోందని అన్నారు. 70 శాతం ఆదాయం హైదరాబాద్ నగరం నుంచి వస్తున్నప్పటికీ, నగరంలో మౌలిక సదుపాయాలాను పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు.

**MSL**

----------------------------

**మిస్ వరల్డ్ - జూపల్లి కృష్ణారావు**

మిస్ వరల్డ్ పోటీల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిన మొత్తం 31 కోట్ల రూపాయలు మాత్రమేనని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఇందులో 21 కోట్ల రూపాయిల వరకు స్పాన్సర్ల ద్వారా తిరిగి లభించినట్లు చెప్పారు. మొత్తం రాష్ట్ర ప్రభుత్వా నికి అయిన ఖర్చు కేవలం పది కోట్లు మాత్రమేనని, దీనిలోనూ కొంత స్పాన్సర్ల విషయమై హామీలు ఉన్నాయని వివరించారు. హైదరాబాద్ లో ఈ రోజు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మిస్ వరల్డ్ పోటీలను ప్రభుత్వం గొప్పగా నిర్వహించిందన్నారు. ప్రపంచ దేశాలను రప్పించి రాష్ట్ర పర్యాటక ప్రోత్సాహంపై ద్రుష్టిపెడితే ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విమర్శలు చేయటం సరికాదన్నారు. నిరాధార ఆరోపణలతో ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయన్నారు. వారంరోజుల లోపు, తమ ఆరోపణలను ఉపసంహరించుకుని, ప్రజలకు వివరణ ఇవ్వాలని మంత్రి డిమాండ్ చేశారు. మిస్ వరల్డ్ పోటీల ద్వారా రాష్ట్ర హస్త కళలకు, వైద్య పర్యాటకానికి, ఆతిథ్య రంగాలకు మంచి ఆదరణ లభించిందని, పదివేల కోట్ల రూపాయిల ప్రచారం లభించిందని మంత్రి వివరించారు.

(Soundbyte - Jupally)

**MSL**

-----------------------

మంచిర్యాల-సింగరేణి

తెలంగాణకు సింగరేణి గనుల సంస్థ చాలా కీలకమని మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. నిన్న రాత్రి మందమర్రి సింగరేణి మైదానంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరైన వివేక్ మాట్లాడుతూ అమృత్ పథకంలో భాగంగా 30 కోట్ల నిధులతో మందమర్రి ప్రాంతంలో మంచినీటి పథకం ప్రారంభించినట్లు తెలిపారు. కార్మిక ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా రోడ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

(పిటిసీ, మంచిర్యాల జిల్లా)

--------------------------------

కరీంనగర్- వికశిత్ కృషి సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాం

రైతుల అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీనిలో భాగంగా నేడు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామంలో జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్ర ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం ఉద్యాన వన సాగులో అధిక దిగుబడుల కోసం ఆయిల్ పాం సాగు చేయాలని సూచించారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్ర జమ్మికుంట ప్రధాన శాస్త్రవేత్త వెంకటేశ్వర్ రావు ఆకాశవాణితో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఈ వికశిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

( బైట్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వెంకటేశ్వర్ రావు)

(పిటిసి, కరీంనగర్)

----------------------

మెదక్ వికసిత్ క్రుషి-అవగాహణ

కేంద్ర ప్రభుత్వ వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం వెల్మకన్న గ్రామంలో పర్యటించిన ICAR శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రసన్న, డాక్టర్ పాపారావు జిల్లాలో వరి పంటలలో అధిక దిగుబడినిచ్చే రకాలను, సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.

(సౌండ్ బైట్... శాస్త్రవేత్త పాపారావు)

(మెదక్ జిల్లా పి టి సి)

--------------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

-------------------------